కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శుక్రవారం 16 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 133, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్‌కు

## హాజరు కాని బీఆర్ఎస్

సీఎం రేవంత్‌ను స్వాగతించిన గవర్నర్ దంపతులు

రెండు రోజుల పర్యటకు ఢిల్లీకి సీఎం రేవంత్




2



2

విజయవాడలో

## గవర్నర్ ఎట్ హెూమ్

హాజరైన సీఎం చంద్రబాబు... డిప్యూటీ సీఎం పవన్

బావ, బామ్మర్దికి...

# సిగ్గు శరం లేదు

## తెలంగాణలో బీఆర్ఎస్‌ను బద్దలు కొట్టి బీజేపీని బొంద పెడతాం

అరే సన్నాసి కేటీఆర్ ప్రజలు బుద్ధి చెప్పినా అబద్ధాలు మానవా..!

- రైతు రుణమాఫీ 100 శాతం చేశాము
- మాట మీద నిలబడితే హరీష్ రాజీనామా చేయి
- బీఆర్ఎస్ బతుకు బస్టాండ్ అయ్యింది
- ఖమ్మం జిల్లా వైరా సభలో సీఎం రేవంత్
- రాజీనామా చెయ్, సిద్దిపేటలో ఎలా గెలుస్తావో చూస్తా..!
- హరీశ్ రావుకి సీఎం రేవంత్ సవాల్



వైరా ఆగస్టు 15(నిఘా న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడారు.రూ.31వేల కోట్లతో తెలంగాణ రైతన్నలకు రుణ విముక్తి కల్పించామని అన్నారు. ప్రభుత్వం 27 రోజుల్లో 18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిందని ఆయన తెలిపారు.ఆరు గ్యారంటీలను త్వరలో అమలు చేసేందుకు నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని 8 నెలలు తిరగక ముందే నెరవేర్చామన్నారు.రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా,సిద్ధిపేటకి మళ్ళీ పోటీ చేయనని హరీశ్ రావు అన్నారని సిగ్గుశరం ఉంటే హరీశ్ రావు రాజీనామా చేయాలని ఖమ్మం గడ్డ నుండి సవాల్ విసిరారు సీఎం రేవంత్ రెడ్డి.రాజీనామా చేయకపోతే కాంగ్రెస్ పై విమర్శలు చేయనని అమరవీరుల స్థూపం వద్ద ..మిగతా 2లో



ఇండియన్ స్టాండర్డ్ కాదు...

## ఇంటర్నేషనల్ స్టాండర్డ్

# ఉత్పత్తులే లక్ష్యం

### తయారీ రంగంలో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలి

- ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి ఎదగాలి
- త్వరలో అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్
- ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి
- దేశాభివృద్ధికి పాలనలో సంస్కరణలు
- వరుసగా 11వ సారి ఎర్రకోటపై ప్రధాని జాతీయ పతాకావిష్కరణ

న్యూఢిల్లీ ఆగస్ట్ 15(నిఘా న్యూస్) భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' ..మిగతా 2లో

పరదా పాలనలో... రాష్ట్రం

# రావణ కాష్టం

## సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారు..

ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తాం

కొత్తగా 100 ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు.. సాగునీటి రంగానికి ప్రాధాన్యత

స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ ఆగస్ట్15(నిఘా న్యూస్) రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎప్పుడూ నమ్ముతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నాడు ఐదేళ్లలో సాగునీటి రంగంపై రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, యజ్ఞం మాదిరిగా పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టించామన్నారు.

78వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందని, బాధితులనే నిందితులను చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నియంత పోకడలు, పరదాల పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారని, గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామన్నారు. కొత్తగా 100 ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు అందజేస్తామన్నారు. తమ అనుభవం, ప్రజల సహకారంతో కొద్దికాలంలోనే నిలదొక్కుకున్నామన్నారు. దేశంలో ఎవరూ ఊహించని విధంగా సంస్కరణలతో 13.5 శాతం వృద్ధి రేటు రాష్ట్రం సాధించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ..మిగతా 2లో

# రుణమాఫీ పచ్చి అబద్ధం

రేవంత్ ఒట్టేసిన దేవుళ్ల వద్దకు వెళ్లి ప్రజలకు ముప్పు కలిగించవద్దని ప్రార్థిస్తాను

సీఎం స్థాయికి తగ్గట్లుగా రేవంత్ ప్రవర్తించడం లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్ ఆగస్ట్15 (నిఘా న్యూస్) సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి తనపై చేసిన విమర్శలను హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తిప్పికొట్టారు. దేవుళ్లపై ఒట్టు పెట్టుకొని మాట విరిద నిలబడక పోగా నిస్సిగ్గుగా భారాస, నాపై విమర్శలు చేస్తున్నారు. సోనియాగాంధీ పుట్టిన రోజు కానుగా డిసెంబరు 9 నాటికి రూ.40 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ..మిగతా 2లో



రుణమాఫీ జరగనందునే

# రాష్ట్రానికి రావడం లేదు

ఊసరవెల్లుల పాలనలో... తొండలు బల్లులు ఇబ్బందులు పెడతాయి

రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఆగస్ట్15 (నిఘా న్యూస్) కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ ..మిగతా 2లో



అన్న క్యాంటీన్‌లను ప్రారంభించి

## భోజనం చేసిన బాబు దంపతులు

### పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

పేదల పొట్టకొట్టి అన్న క్యాంటీన్ల మూసివేత

గుడివాడ ఆగస్ట్ 15(నిఘా న్యూస్) ఐదేళ్ళ వైసీపీ పాలనలో సామాన్యుడు ఎన్నో కష్టాలు పడ్డాడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెడితే ఎంతో మానసిక ఆనందం కలుగుతుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసి వేసిందన్నారు. గుడివాడకు టీడీపీ ఎల్లప్పుడూ రుణపడి ..మిగతా 2లో

సీతారామ ప్రాజెక్ట్...

# డీపీఆరే ఇవ్వలేదు

సీతారామ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ

బాగోతం బయట పడుతుందనే డీపీఆర్ ఇవ్వలేదు

సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సీఎం రేవంత్ రెడ్డి

2





యూనిఫామ్ సివిల్ కోడ్

## అవసరం ఉంది

### ఎర్రకోట వేదికగా ప్రధాని ప్రస్తావన

న్యూఢిల్లీ ఆగస్ట్15(నిఘా న్యూస్) ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రసంగంలో యునిఫామ్ సివిల్ కోడ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కోడ్‌ని తీసుకురావాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. దేశాన్ని విభజించే ..మిగతా 2లో



సాగర్ ఆయకట్టుకి

## గోదావరి జలాలు

### జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు

### వీరభద్రుని సాక్షిగా ప్రాజెక్టును పూర్తి చేస్తాం : రేవంత్

ఖమ్మం ఆగస్ట్ 15(నిఘా న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. వ్యవసాయానికి గోదావరి జలాలు అందించేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ..మిగతా 2లో

# సీతారామ ప్రాజెక్ట్ డీపీఆరే ఇవ్వలేదు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్15 (నిఘా న్యూస్)** సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని. కవిరీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కవిరీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ



అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు సీఎం రేవంత్. ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయలేదన్నారు. తాము నీళ్లు చల్లుకోలేదు. గోదావరి తల్లి తమ విరీద నీళ్లు చల్లిందన్నారు. నల్గొండ జిల్లాలోనూ అనేక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు రేవంత్. పాలమూరు జిల్లాలోనూ పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ కుటుంబం విధ్వంసం చేసిందన్నారు. 1500 కోట్లతో పూర్తి కావాల్సిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును 18వేల కోట్ల అంచనాకు పెంచారని చెప్పారు సీఎం రేవంత్. రూ. 7500 కోట్లు ఖర్చు చేసి చుక్కనీరు గుంట భూమికి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. తమ మంత్రుల మధ్య ఎంతో పోటీ ఉందని అందుకే గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు పారించాలనే ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించామన్నారు. 80 శాతం పెరిగి 60శాతం, 4 శాతం,20 శాతం ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరినీటిని కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులు విరీదుగా సీతారామ ప్రాజెక్ట్ 3వ పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి ఉప ముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించారు. ఆయన ప్రత్యేక పూజలు చేసి పంప్ హౌస్‌ని ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం దగ్గర మధ్యాహ్నం 12 గంటలకు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 3 ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క చేతులు విరీదుగా ప్రారంభించారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పూసుగూడెం దగ్గర రెండవ పంప్ హౌస్ ను ఈరోజు ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు. ఈ పథకం కింద 3.29 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాల స్థానంలో 'సీతారామ'కు గత భారాస ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ.7,926 కోట్లతో దీనికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్టిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇప్పటి వరకు రూ.7,919.65 కోట్లు ఖర్చుచేయగా సుమారు మరో రూ.పదివేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది.

### ఇండియన్ స్టాండర్డ్ కాదు...

## ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఉత్పత్తులే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

నినాదం 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఢల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### రుణమాఫీ జరగనందునే

## రాష్ట్రానికి రావడం లేదు

మొదటి పేజీ తరువాయి...

ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హావిరీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హావిరీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్ధాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హావిరీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

### అన్న క్యాంటీన్‌లను ప్రారంభించి

## భోజనం చేసిన బాబు దంపతులు

మొదటి పేజీ తరువాయి...

ఉంటుందన్నారు. జగన్ దుర్మార్గపు ఆలోచనలు, అసమర్థత కారణంగా అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పున:ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేద ప్రజల ఆకలి కష్టాలను తీర్చే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గుడివాడలో అన్న క్యాంటీన్లను ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గుడివాడలో మూడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గం గుడివాడని చంద్రబాబు గుర్తుచేశారు. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ పేర్గాంచారన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమల వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు తెలిపారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు పెట్టామని వీటికోసం రూ.130 కోట్లు ఖర్చు చేశామన్నారు. 4 కోట్ల 60 లక్షల మందికి భోజనం పెట్టామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి సీఎం జగన్ మూసివేశారని, పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేయొద్దని చెప్పినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఖర్చుచేసి పెట్టకపోయినా అన్నదానానికి ఎంతోమంది దాతలు ముందుకొస్తారని, అలాంటి వారికి అవకాశం ఇచ్చి ప్రభుత్వంపై భారం పడకుండా క్యాంటీన్లను నిర్వహించాలని చెప్పినా వినలేద న్నారు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేస్తామన్నారు. అన్నక్యాంటీన్ల కోసం ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని పేదప్రజలకు అన్నం పెడితే పెత్తందారీ ఎలా అవుతారంటూ చంద్రబాబు ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లలో ఒక మనిషికి రోజుకు 96 రూపాయిలు ఖర్చు అవుతుందని. ఆహారం తినే వ్యక్తి రూ.15 చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం లేదా దాతలు భరిస్తారని సీఎం చంద్రబాబు చెప్పారు. అన్న క్యాంటీన్లను పున:ప్రారంభిస్తామని చెప్పగానే ఎంతోమంది దాతలు ముందు కొస్తున్నారని తెలిపారు. అన్న క్యాంటీన్లు మళ్లీ పెడతామంటే శ్రీనివాస్ రాజు అనే వ్యక్తి కోటి రూపాయిల విరాళం ఇచ్చారన్నారు. తన భార్య నారా భువనేశ్వరి సైతం కోటి రూపాయిలు విరాళాన్ని అందజేశారన్నారు. మరింతమంది దాతలు ముందుకొచ్చి అన్న క్యాంటీన్లకు సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. ఎవరైనా ఇంట్లో పెళ్లి జరిగితే వివాహ ఖర్చు కొంత తగ్గించుకుని అన్న క్యాంటీన్లకు విరాళం అందించాలన్నారు. డిజిటల్ రూపంలోనూ విరాళాలు సేకరించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. విజయవాడ గుడివాడ మునిసిపల్ పార్క్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'అన్నా క్యాంటీన్'ను ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకొని 'అన్నా క్యాంటీన్'ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి దంపతులకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం స్వయంగా ముఖ్యమంత్రి దంపతులు భోజనాన్ని వడ్డించారు. ఆపై చంద్రబాబు దంపతులు సైతం టోకెన్ తీసుకుని మరీ అక్కడే భోజనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. ఈ అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5 లకే ఆహారాన్ని అందిస్తారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం ఎలా అనిపిస్తుంది అని పేద ప్రజల్ని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రూ.5 లకే కడుపు నింపే అన్న క్యాంటీన్లు పున: ప్రారంభం మహోన్నత కార్యక్రమానికి నారా భువనేశ్వరి కోటి విరాళం అందించారు. అందుకు సంబంధించిన చెక్‌ను మున్సిపల్ శాఖ మంత్రి పీ.నారాయణకు అందజేశారు. కోటి రూపాయల విరాళం అందించిన వారి పేరు విరీద ఒక రోజు ఆహారం అందిస్తామని ఇంతకు ముందు మంత్రి నారాయణ పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌లోని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తోంది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సైతం త్వరలోనే అమలు చేస్తామని నారాయణ తెలిపారు. కాగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్టుగానే ప్రారంభమయ్యాయి.



### విజయవాడలో

## గవర్నర్ ఎట్ హోమ్

**హాజరైన సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్**

**విజయవాడ ఆగస్ట్15(నిఘా న్యూస్)** పంద్రాగస్టు సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులను లోకేశ్ ను గవర్నర్‌కు పరిచయం చేయగా ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

### బావ, బామ్మర్దికి...

## సిగ్గు శరం లేదు

మొదటి పేజీ తరువాయి...

ముక్కు నేలకు రాయి హరీశ్ అన్నారు.రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర మీది అని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో దళితులు, గిరిజనులను మోసం చేశారన్నారు.ప్రతి నియోజకవర్గంలో మేము ఇందిరమ్మ ఇళ్లు 3,500 ఇస్తున్నాం.సంక్షేమం, అభివృద్ధి చేస్తుంటే తట్టుకోలేకపోతున్నారు.అసెంబ్లీలో తక్కువ సీట్లు ఇచ్చిన ప్రజలు పార్లమెంటులో గుండు సున్నా ఇచ్చారన్నారు. వచ్చే పంద్రాగస్టు 2026లో సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం అన్నారు.ఎన్ని వేల కోట్లు అయినా నిధులు వరదలా పారిస్తాం మున్నేరు నది నుండి మీకు నీళ్ళు తీసుకొస్తాం అని చెప్పారు.డోర్నకల్ నియోజకవర్గంలో కురవి వీరభద్రుడు సాక్షిగా 15 టీఎంసీల రిజర్వాయర్ ను నిర్మించటానికి అవసరమైన ప్రణాళిక చేస్తాం.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం అని రాష్ట్రంలో ఉన్న పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీకి నిధులు పెంచామన్నారు.90 వేల ఉద్యోగాలు ఇచ్చామని గ్రూప్ 1, 2 ఇస్తాం అన్నారు.బీఆర్ఎస్ కి ఖమ్మం జిల్లాలో గాడిద గుడ్డు ఇచ్చారు. అని ఎద్దేవ చేశారు.ప్రజలు అండగా నిలిస్తే బీఆర్ఎస్ ని బద్దలుకొడతా,బీజేపీని బొంద పెడతా భట్టి సవాల్ తో ఏకీభవిస్తున్నా అన్నారు.మా పార్టీ నుండి సంక్షేమంపై భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు వస్తారు. బావ, బామ్మర్దులు బిల్లా రంగా వస్తారా? ఎక్కడికైనా సిద్ధమే హరీశ్ సవాల్ విసిరావుగా రాజీనామా చేయ్.నువ్వు ఎలా గెలుస్తావో చూస్తా అధికారంలో ఉన్నప్పుడు కాదు. ఇప్పుడు తెలుస్తుంది బాధ అంటూ విరుచుకుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి.

### పరదా పాలనలో...

## రాష్ట్రం రావణ కాష్టం

మొదటి పేజీ తరువాయి...

ప్రథమంగా నిలిచిందని, రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించా మన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకున్నామని, దేశం గర్వించే రాజధానికి శంకుస్థాపన చేసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.ప్రజల సహకారంతో 34 వేల ఎకరాల భూసేకరణ చేశామని, 2014%-%19 నాటి పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేయడానికి నిర్ణయించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వమే నేరుగా కాలేజీల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ చేస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఫీజుల సమస్యలు ఉండవని అన్నారు. బోధనపై దృష్టిపెట్టడం కోసం టీచర్లపై అనవసర యాప్‌ల భారం తొలగించామని చెప్పారు. తమ ప్రభుత్వంలో రాజకీయ కక్ష సాధింపులకు తావులేదని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడి. ప్రజల ఆస్తులను దోచుకున్న వారి నుంచి.. ఆ ఆస్తులు చట్టపరంగా తిరిగి రాబట్టి ప్రజలకు అందేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు దశల వారీగా చెల్లింపులు చేస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను అవినీతికి కేంద్రంగా మార్చుకున్న గత ప్రభుత్వం.. రేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని తెలుగువారంతా ఒకే రాష్ట్రంగా కలిసుండాలని కలలు కన్నామని, 2014లో రాష్ట్ర విభజనతో రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయని, విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని లేని పరిస్థితుల్లో నాడు పాలన సాగించామని చెప్పారు.



### రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్‌కు

## హాజరు కాని బీఆర్ఎస్

**హైదరాబాద్ ఆగస్ట్ 15(నిఘా న్యూస్)** పంద్రాగస్టును పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతులను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్ఎస్ దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు. అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.



## యూనిఫామ్ సివిల్ కోడ్ అవసరం ఉంది

మొదటి పేజీ తరువాయి...

చట్టాలకు కాలం చెల్లిందని, అలాంటి వాటిని పక్కన పెట్టేయాల్సి అవసరముందని తేల్చి చెప్పారు. యూసిసి విషయంలో సుప్రీంకోర్టు కూడా సానుకూలంగా ఉందని, త్వరలోనే ఈ కలను సాకారం చేసుకుంటామని అన్నారు. దేశ ప్రజలంతా ముందుకు వచ్చి యునిఫామ్ సివిల్ కోడ్‌పై తమ అభిప్రాయాలు చెప్పాలని సూచించారు ప్రధాని మోదీ. సెక్యులర్ కోడ్‌ని తీసుకొస్తే తప్ప మతపరమైన వివక్ష పోదని అభిప్రాయపడ్డారు. 'యునిఫామ్ సివిల్ కోడ్‌పై సుప్రీంకోర్టు ఎన్నోసార్లు చర్చలు జరిపింది. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ కోడ్‌కి మద్దతునిస్తున్నారు. అందుకే సుప్రీంకోర్టు కూడా సానుకూలంగానే స్పందించింది. ఇప్పుడున్న కోడ్ మతపరమైన వివక్షకు దారి తీస్తోంది. యునిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని రాజ్యాంగకర్తలూ కలలు కన్నారు. వాళ్ల కలల్ని నిజం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని అన్నారు.

### సాగర్ ఆయకట్టుకి

## గోదావరి జలాలు

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడిరచారు. ఈ సందర్భంగా వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ భారీ బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి గోదావరి జలాలు అందించడం కోసం సీతారామ ప్రాజెక్టు మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రూ.600 కోట్లతో సీతారామ ప్రాజెక్టు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రాజీవ్ కెనాల కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు చేతులెత్తి నమస్కరించారు. భూములు ఇచ్చిన ప్రతి అన్నదాతకూ న్యాయం చేస్తామని హావిరీ ఇచ్చారు. దేవుడు దయవల్ల కృష్ణా, గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు వచ్చాయంటూ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టు మిగులు పనులకు రూ.10 వేల కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లల్లో పూర్తి చేస్తుందని మంత్రి హావిరీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా రైతుల కోరికని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిరచారు.

## రుణమాఫీ పచ్చి అబద్ధం

మొదటి పేజీ తరువాయి...

ముందు రేవంత్‌రెడ్డి చెప్పారు. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికలకు ముందు మరో నాటకానికి తెరలేపారు. సోనియా విరీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల విరీద ఒట్టు పెట్టినా అబద్ధమే అతని లక్షణం. మేము మొదటి దఫాలో రూ.లక్ష రుణమాఫీ చేస్తేనే 35 లక్షల మంది రైతులకు రూ.17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటారా, రూ.17,869 కోట్లు మాత్రమే అవుతాయా ఈ ఒక్క విషయంతోనే విరీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోయింది. విరీరు దగా చేశారన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి. రేవంత్‌రెడ్డి ఏ దేవుళ్ల విరీద ఒట్టుపెట్టి మాట తప్పారో ఆ దేవుళ్లందరి వద్దకు స్వయంగా నేనే వెళ్తా. ఆయన చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ప్రార్థిస్తా అని హరీశ్‌రావు తెలిపారు.



స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధి సెయింట్ మార్ఛ్ హైస్కూల్ ఆధ్వర్యంలో యువత మాదక ద్రవ్యాల మత్తు వదిలి దేశభక్తిని కలిగి ఉండాలని యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాస్ సైబర్ టీంతో పాటు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## యాదవ సంఘంలో ఘనంగా వేడుకలు



**తూప్రాన్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మెట్టెల ఆంజనేయులు, గండి మల్లేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## సిఎస్ఐ చర్చిలో స్వాతంత్ర వేడుకలు



**తూప్రాన్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జండా పండుగైన జాతీయ పతాకాన్ని చర్చి పాస్టర్. పి/వసంత్ కుమార్ ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ వేడుకల్లో జి.బెన్ని, సంతోష్ కుమార్, సునీల్, దేవయ్య, ప్రవీణ్ కుమార్, జానీ, రాజు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉప్పల్ లో మెగా బ్లడ్ క్యాంప్

### ముఖ్యఅతిథిగా హాజరైన సినీ నటుడు సురేష్



**ఉప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా బ్లడ్ క్యాంప్ ను ఉప్పల్ లో నిర్వహించారు. ఈ బ్లడ్ క్యాంపులో దాదాపు 250 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటుడు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రియల్ విజన్ గ్రూప్, రియల్ విజన్ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడమే కాకుండా ఈ ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలకు, అనాథ ఆశ్రమాలకు, చెవిటి మూగ ఫౌండేషన్లకు ఆర్థిక సహాయాన్ని అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఆయన చేతుల మీదుగా డెఫ్ అండ్ డెమ్, మాతృ అభయ, అటమ్ మెంటలిడి జైల్బ్రెడ్ ఫౌండేషన్స్ వారికి చెక్కులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లా గౌరీపతి రావు జెక్క బాలాజీ ఎల్లా కృష్ణ బి.సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దిన బందు కాలనీలో స్వాతంత్ర వేడుకలు



**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దీనబంధు కాలనీలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కాలనీ వాసులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ భారతీయులకు ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర సముపార్జనకై పోరాడిన మహానుభావుల త్యాగాలను కొనియాడారు. ప్రతిపౌరుడు దేశభక్తిని నింపుకొని సమైక్యత సమగ్రతలను పరిరక్షించుకుంటూ భిన్నత్వంలో ఏకత్వంలా త్యాగ ధనుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజు, వార్డ్ మెంబర్లు ఎల్లం నాయుడు వెంకటయ్య శ్రావణ్, రామారావు, గణేష్ రాంబాబు హుస్సేన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సబిత



**బాలాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజ కవర్గం. జిల్లెల్ గూడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, బీ ఆర్ ఎస్ ప్రెసిడెంట్ ఆర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



ఆల్వాల్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరిలో ఘనంగా వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేట్ ఆఫీసులు, రాజకీయ పార్టీలు, కాలనీ సంక్షేమ సంఘాలు, వివిధ అసోసియేషన్స్ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు. విద్యా సంస్థలు నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ఈ సందర్భంగా దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, త్యాగాలు గొప్పతనం గురించి నాయకులు ఉన్నత అధికారులు తమ ప్రసంగాల్లో వివరించారు. మల్కాజిగిరి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జాతీయ జెండాను ఎగిరేశారు. అనంతరం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ఎన్ఎండిసి కాలనిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్జితేంద్రనాథ్,నాయకులుబి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బి కే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్,వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఉమేష్ సింగ్, కొండ గౌడ్,నరేందర్ గౌడ్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### 11వ వార్డును పట్టించుకోరా..?

## కౌన్సిలర్ సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు



**తూప్రాన్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులోని ప్రధాన దారి పూర్తిగా గుంతల మయం అయ్యింది. వర్షాకాల సీజన్ కావడంతో వర్షాలు తాకిడికి చిత్తడి చిత్తడిగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గతంలో వార్త కథనాలలో ప్రచురమైనా మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోని మరమ్మత్తులు చేపట్టే పరిస్థితుల్లో లేరని సంబంధిత కౌన్సిలర్ బొంది అరుణ వారి సొంత డబ్బులు వెచ్చించి రహదారిపై ట్రాక్టర్ల ద్వారా మోరముతో గుంతలను జెసిపి సహాయంతో పూడ్చి సరి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ప్రభుత్వం మున్సిపల్ లోని 11 వ వార్డును పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందని గతంలో వచ్చిన నిధులు నిలిపివేయడం జరిగిందని వారు తెలుపుతూ గ్రామపంచాయతీగా ఉన్న పడాలపల్లిని తూప్రాన్ మున్సిపల్ లో విలీనం చేయడం జరిగిందని ఇది మున్సిపల్ లోని ఓ భాగమేనని ప్రజా ప్రతినిధులు అధికారులు దీనిని గుర్తించాలనికోరారు. ఇదే తరహాలో అభివృద్ధి పనులకు చేపట్టక పోతే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో ఇప్పుడున్న ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా కౌన్సిలర్ బొంది అరుణ వెల్లడించారు. ఈ వేడుకల్లో 11వ వార్డు నాయకులు మెట్టెల ఆంజనేయులు యాదవ్ ఐలయ్య యాదవ్ గండి మల్లయ్య కానుకుంట సుదర్శన్, లంబ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ వెంకట్ రెడ్డి హాజరై,జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛను ప్రసాదించిన అనేక మంది స్వాతంత్ర సమరయోధుల త్యాగం చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి,జావేద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు బాలరాజు,గడీల జగన్ రెడ్డి, జోగిరెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్ శ్యామల సాయిలు, నరసింహ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల ఆశయాలను నెరవేర్చాలి

### ఆర్యవైశ్య సంఘంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**కుక్కట్ పల్లి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో కూకట్ పల్లి డివిజన్ లోని దీనబంధు కాలనీలో గల గ్లోబల్ మోడల్ హై స్కూల్ జగద్గిరిగుట్టలోని అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్ నిర్వాహకుల సహకారంతో జగద్గిరిగుట్ట సెంటర్లో భారీ జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించార్. అనంతరం ఇరు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు దేశభక్తి పాటలతో చేపట్టిన పలు విన్యాసాలు (పిరమిడ్స్) ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా కోశాధికారి దొంతుల అన్నయ్య గుప్తా వాసవి మాత ఆలయ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గుప్తా తో పాటుగా గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ పెండ్యాల నాగరాజు, చాణక్య స్కూల్ కరస్పాండెంట్ వనజతో పాటు సంఘం వివిధ విభాగాల కమిటీ సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర

- దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది
- జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్



**సంగారెడ్డి, ఆగష్టు 15 (నిఘా న్యూస్):** భారత దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహాను భావులు తమ జీవితాలను త్యాగం చేసి, బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేశారని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అన్నారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బంది తో జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలన్నారు. భారత రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, వారి నుండి మన దేశాన్ని కాపాడాల్సిన భద్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవచేయాలనే విధానం సూచిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎఆర్.కి డి.యస్.పి ఎ.నరేందర్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, రామరావ్, అన్మిరెడ్డి, యస్.బి,డి.సి.ఆర్.బి. ఎస్ఐలు, డి.పి.ఒ సూపరింటెండెంట్ లు అశోక్, వెంకటేశం పాల్గొన్నారు. ఉత్తమ సేవా పతకాలు యాదవ రెడ్డి ఎస్.బి.ఎస్ఐ, ఆర్.ఎస్ఐ ఖధీరుఉద్దీన్, సంజీవరెడ్డి ఎ.యస్.ఐ, ఇ.డి సజీవ్, హెడ్ కానిస్టేబుల్ ఐటీ సెల్, బి విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ సంగారెడ్డి రూరల్. సేవా పథకాలను అభిమాన్ సింగ్ ఎస్ఐ పటాన్ చెర్వు, సలాం ఆర్.ఎస్ఐ, జగదీష్ ఎఎస్ఐ, వేణుగోపాల్ ఎఎస్ఐ, టి.లక్ష్మారెడ్డి ఎఎస్ఐ, నాగార్జున ఎ.ఆర్.ఎస్ఐ, రమేష్ హెడ్ కానిస్టేబుల్, ఎన్.గోపాల్ హెడ్ కానిస్టేబుల్, ప్రేమ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్, శివకుమార్ హెడ్ కానిస్టేబుల్, షేక్ ముక్తార్ విశిష్ట సేవ పథకాలను అందుకొన్నారు.

## చింతల్ లో జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన పంద్రాగస్టు జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జనప్రియలో జెండా ఎగుర వేసిన నాగరాజు



**హైదరాబాద్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్రామంతాపూర్ లోని జన ప్రియ అపార్ట్మెంట్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అపార్ట్మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై విజయవంతంగా నిర్వహించారు. జానప్రియ అపార్ట్మెంట్ ఉపాధక్షులు జె.నాగరాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ భాస్కర్, ప్రెసిడెంట్ మెహమ్మద్ అలీ జాయింట్ సెక్రటరీ దేవేందర్, కైలాష్, కోశాధికారి ప్రమోద్, కల్చరల్ కార్యదర్శి నరసింహ రావు ఆర్గనైజషన్ కార్యాదర్శి ఎం.నాగరాజు పాల్గొన్నారు.

## వాడ వాడలా త్రివర్ణ పతాకం

### జెండావందనం చేసిన ఎమ్మార్వో



**లోకేశ్వరం, ఆగష్టు 15 (నిఘా న్యూస్):** మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంమైన లోకేశ్వరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్,కార్యాలయాలలో శుక్రవారం 78వ, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయంలో స్పెషల్ ఆఫీసర్లు తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతీరామ్,ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో సోల్మాన్ రాజ్, పోలీస్టేషన్లో ఎస్.ఐ.సక్రియ నాయక్, ప్రాథమిక వ్యవసాయ రైతుసహకార సంఘంలో చైర్మన్ సిరిపురం రత్నాకర్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోతేజస్విని, విద్యుత్ కార్యాలయంలో, ఏఈ, శివ కుమార్, జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ నారాయణరెడ్డి, డాక్టర్లు.తేజస్విని, డి.టి రవీందర్, ఎంపీడీవో సాల్మాన్ రాజ్,ఏ.పీ.ఓ,ఆయాగ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, నాయకులు పి.హెచ్.సి,సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది,తాహసిల్దార్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది యువతీ, యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో జెండా పండుగ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయ పరిపాలన భవనం వద్ద గురువారం 78వ స్వతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా భారత్ మాత చిత్రపటానికి వేద పండితులు మంత్ర పుష్పాలతో పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి హారతి సమర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఈవో మూర్తి ఎగరవేశారు. కార్యక్రమంలో సి ఆర్ఎస్ పోలీసులు, దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతుకు అవార్డు అందజేసిన మంత్రి



**చంద్రగిరి, ఆగస్ట్ 15 (నిఘా న్యూస్):** చిత్తూరు ఉమ్మడి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గానుగపెంట పంచాయతీ శ్రీరామాపురంకు చెందిన టి.నాంచారమ్మ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ చేతుల మీదుగా గురువారం అవార్డు అందుకున్నారు. టి.నాంచారమ్మ,2017వ సంవత్సరము నుండి రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు.



స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్ మజీద్ వద్ద గల వార్డు ఆఫీస్ లో జాతీయ జెండావిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భరత్ నగర్ వాసులు పాల్గొన్నారు.

*-ఉప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బన్నాల



**చిలుకా నగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ సభ్యులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత జాతీయ జెండాను ఎగరవేశారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అనంతరం డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్కానగర్, అంబేద్కర్ నగర్, బీరప్ప గడ్డ సౌత్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్, న్యూరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉప్పల్ ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్ అసోసియేషన్, చిల్కానగర్ చౌరస్తాలో, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద, కళ్యాణపురి ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కుమ్మరి కుంట వెల్ఫేర్ అసోసియేషన్, న్యూ రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ల లో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీత ఆవిష్కరించారు.

## బృందావన్ కాలనీ నూతన కార్యవర్గం



**బాలాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ నూతన కార్యవర్గాన్ని స్థానిక కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్ అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, ట్రెజరర్ వివేక్ వారి కమిటీ సభ్యులను ఆయన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## చదువుతో పాటు దేశభక్తిని అలవరచు కోవాలి

### సామాజికవేత్త డా.కొమ్ము వెంకన్న బాబు





**షాద్ నగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు, దేశభక్తిని అలవర్చు కోవాలని, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫరూక్ నగర్ ఆవరణంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకన్న బాబు తన మాటలతో తన పాటలతో విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపారు. బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసకాండలో మరణించిన హిందువుల ఆత్మ శాంతికై ఒక్క నిమిషం మౌనం పాటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

## పౌల్ట్రీ ఫెడరేషన్ ఆద్వర్యంలో జెండా వేడుకలు



**షాద్ నగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మున్సిపల్ పరిధిలో గల ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు ప్రముఖ పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త తెరాస రాష్ట్ర నేత, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట రావు ఆద్వర్యంలో మాజీ సైనికులు కొర్రపాటి జగన్మోహన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాతూరి వెంకట రావు మాట్లాడుతూ 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరం ఐక్యంగా దేశ సమైక్యత కోసం కృషి చేయాలని, ఐక్యతను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ షాద్ నగర్ అధ్యక్షులు గుదే వసంతరావు, పౌల్ట్రీ రైతులు పాతూరి బ్రహ్మయ్య, మక్కపటి మల్లేశ్వర రావు,మలినేని శ్రీను,బండారుపల్లి నాగేశ్వర రావు, కుకట్ల సత్యనారాయణ, గుదే మస్తాన్ రావు, గుదే మనీష్, సంజీవ రావు, కోటేశ్వర రావు, జొన్నల గడ్డ శ్రీనివాస్ రావు, యట్టగుండ్ల శ్రీను, కంకల్ శ్రీను, లక్ష్మి నారాయణ, నాగేశ్వర్ రావు, రఘు, ప్రభాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొలిమిగుండ్ల, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి గురువారం స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మీసాల రామయ్య, మహేష్, సురేష్ నాయుడు, అంబటి నాగిరెడ్డి కొలిమిగుండ్ల అందే రాము, బొట్టు స్వామి, బిజ్జం భాస్కర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మందావిజయ్, వెంకట రాముడు, రవి, గోపాల్, పుల్లయ్య, హనుమంతు గుండం వెంకటేష్, సూరి, కేపీ.వెంకటేష్,ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



## ముఖ్యఅతిధి గా పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** బోడుప్పల్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకలలో ముఖ్యఅతిధి గా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుంచి 1947 ఆగస్టు 15న భారత దేశానికి విముక్తి కలిగించి, యావత్ భారత దేశానికి స్వేచ్ఛా వాయువుని అందించారన్నారు. ఆ మహనీయుల ప్రాణత్యాగం, ఎంతో మంది పోరాట యోధుల పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ కార్పొరేషన్ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం అనే దృశ్యం మనసుకి ఎంతో అద్భుతమైన భావన కలిగిస్తుంది. నూట నలభై కోట్ల మంది సహ భారతీయులతో కలిసి ఈ గొప్ప జాతిలో మనం ఒక భాగమన్న ఆనందానికి పతాకావిష్కరణతో కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్, మున్సిపల్ కమీషనర్ రామలింగం స్థానిక కార్పోరేటర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భాస్కర్ గౌడ్



**ఉప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండే మార్కెట్ లోని ఆదర్శ ఆటో యూనియన్, ఉప్పల్ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేర్థం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ త్యాగమూర్తుల ప్రాణబలిదానమే నేటి స్వాతంత్రం అని పేర్కొన్నారు. స్వాతంత్ర ఫలితాలను, వారు దేశం కోసం పోరాటం చేసిన ప్రతిమను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యాదయ్య కొండల్ రెడ్డి రవి మైసయ్య లక్ష్మణ్ సురేందర్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహా భరత్,జోసఫ్ రాజు రవి మారయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం



**పహాడీషరీఫ్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో జై భీమ్ పొదుపు సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి చిన్నలు,పెద్దలు,మహిళా మణులు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా అర్జున్,పద్మ మాట్లాడుతూ మన దేశం అనేక సంస్కృతులు,భాషలు కలిగిన దేశమన్నారు. మనందరం కలిసి సమాజాన్ని అభివృద్ధి చేయాలన్నారు.ఎందరో మృత వీరుల పునాదుల మీద భారతదేశం బ్రిటిష్ నిరంకుశ పాలన నుండి విముక్తి లభించింది అన్నారు.అందుకే కుల మతం భేదం లేకుండా ప్రతి ఒక్కరు మన దేశ అభివృద్ధిలో భాగంగా కష్టపడి పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ఎం.ఆర్.పి.ఎస్.గ్రామ శాఖ నాయకురాలు సంధ్య,జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షులు యాదగిరి. గౌరవ పెద్దలు భద్రమ్మ, యంజాల అర్జున్. బాలరాజు.రేణుక, శ్రీనివాస్, కరుణ. సత్యమ్మ, రాధ. సరిత,. అంగన్వాడీ టీచర్. సరస్వతి,లక్ష్మి,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ మాధవి లత మృతి

### నివాళులు అర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చంద్రగిరి, ఆగస్ట్ 15 (నిఘా న్యూస్):** పాకాల మండలం పేరసానిపల్లి గ్రామానికి చెందిన టీడీపి మహిళా కార్యకర్త,మాజీ ఎంపీటీసీ మాధవి లత మృతి చెందారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మృతి చెందిన విషయం తెలుసుకుని పాకాల మండల నాయకులతో కలిసి మాధవి లత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ ఎంపీటీసీ,టిడిపి మహిళ కార్యకర్త మాధవి లత మృతి బాధాకరం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న జయప్రకాశ్



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ కు ఉత్తమ అవార్డును జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప అందజేశారు. రాజోలి మండలము లో క్షయ వ్యాధి నివారణకు విశేష కృషి చేసినందుకు గాను ఈ ఉత్తమ అవార్డు ను అందుకున్నారు. మండల. ప్రజలకు క్షయ వ్యాధిగురించి అవగాహన కల్పించడం, అలాగే వారిని చైతన్య పరచడం, గళ్ళ డబ్బాలు అధిక సంఖ్యలో సేకరించి వారికి టిబి పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తు టిబి మందులు ఉచితంగా పంపిణీ చేయడం తదితర అంశాలపై ఎక్కువ దృష్టి సారించి నందుకుగాను, జయప్రకాశ్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, రంజిత్ కుమార్, ఏఎన్ఎం లు మద్దమ్మ, సుజాత, సువర్ణ, నిర్మల, జమున ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలాపూర్ గణేష్.. నిమజ్జన రహదారిని పరిశీలించిన కెఎల్ఆర్



**బాలాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** బాలాపూర్ నుండి చాంద్రాయణ గుట్ట బాలాపూర్ గణేషుడు వెళ్ళే దారి మరమ్మత్తులు చేపట్టాలని వినతులు వచ్చిన నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఆ ప్రధాన రహదారిని పరిశీలించారు. పీసీసీ కార్యదర్శి, కంటేస్టేడ్ ఎమ్మెల్యే ఎల్మెటీ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి గణేషుని దర్శించుకునే భక్తులకు, వాహనాలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి టేకుల శశిధర్ రెడ్డి కళ్లెం గోవర్ధన్ రెడ్డి పోరెడ్డి అరవింద్ రెడ్డి, కుంట సత్యనారాయణ రెడ్డి, కళ్లెం ప్రశాంత్ రెడ్డి, కొండా ఇంద్రారెడ్డి విజయ్ రెడ్డి, వంగేటి రాఘవరెడ్డి, అచ్చన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఖేడ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నారాయణ ఖేడ్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ తో కలిసి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని తహసీల్దార్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన కావాతులో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మాజీ ఎం ఎల్ సి రాములు నాయక్, ఆర్.డి.ఒ అశోక చక్రవర్తి, ఎం ఆర్ ఒ భాస్కర్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ ధారం శంకర్ సెట్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్ శెట్కార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.ు



బాలాపూర్ చౌరస్తాలోని రీచ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్.డా.ఏ.ప్రవీణ్ కుమార్, నాగమణి, డా.ప్రణీత్ గౌడ్, అక్బర్ రిజ్వి, డా.శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

*-బాలాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# స్వాతంత్ర్య వేడుకలలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైనారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో ఆహ్లాదక వాతావరణంలో వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టరు గౌతమ్ పోట్రు అదనపు కల్లెక్టరు (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అదనపు కల్లెక్టరు రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డిసిపి కోటి రెడ్డి, ముఖ్య అతిధి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కర చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధి చేకూరుతుందని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం డిసెంబర్ నుండి కల్పిస్తోంది. అభయహస్తం' పథకంలో భాగమైన 'మహాలక్ష్మి' పథకం ద్వారా 500 రూపాయల రాయితీపై వంట గ్యాస్ సిలిండర్ సరఫరా పథకానికి జిల్లాలో అర్హులైన 74 వేల 457 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు లక్ష 72 వేల 393 సిలిండర్లను పంపిణీ చేయడం జరిగింది. జిల్లా పౌర సరఫరా సంస్థ ద్వారా 2023-24 యాసంగి పంట కాలంలో 12 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఒక లక్షా 40 వేల 471 క్వింటాళ్ళ ధాన్యము కొనుగోలు చేసి 30 కోట్ల 94 లక్షల రూపాయలను 2 వేల 554 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో జమచేయడమైనది. 'గృహజ్యోతి' పథకం కింద మన జిల్లాలో అర్హులైన రెండు లక్షల 33 వేల 515 మంది లబ్దిదారులకు ప్రతినెలా 200 యూనిట్ల వరకు విద్యుత్ ను ఉచితంగా సరఫరా చేయటం వలన వారు ఇప్పటి వరకు సుమారు 50 కోట్ల 12 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారు. జీడిమెట్ల, ఉప్పల్, హబ్సిగూడ, సైనిక్ పురి, కీసర డివిజన్ కార్యాలయములలో కంట్రోల్ రూమ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని 505 ప్రభుత్వ పాఠశాలలో 89 వేల 534 మంది విద్యార్థులు, జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్నది. 30 గురుకుల పాఠశాలలలో పదివేల 58 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించడం కొరకు ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద సగటున ఒక లక్ష రూపాయల వరకు వెచ్చిస్తుంది. జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించడమైనది. జిల్లాలోని అన్ని పాఠశాలలలో స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో "అమ్మ ఆదర్శ పాఠశాల" కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల మెరుగుదలలో భాగంగా విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు సంబంధించిన పనులను సుమారు 12 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తి చేయడం జరిగింది అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి మన ప్రభుత్వం 'పంట ఋణమాఫీ పథకం' క్రింద అర్హులైన రైతు కుటుంబాలకు 2 లక్షల రూపాయలు వరకు ఋణమాఫీ చేయటం జరుగుతున్నది. ఇప్పటివరకు మన జిల్లాలో రెండు విడతలలో 17.81 కోట్ల రూపాయల పంట ఋణాలను మాఫీ చేయటం ద్వారా 3094 మంది రైతులకు లబ్ది చేకూరింది అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన 'రైతుభీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు 27 కోట్ల 25 లక్షలు



రూపాయలను నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగింది. యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేసే ఉద్దేశంతో మన జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆధునీకరించడం జరుగుతున్నది. ఇందుకుగాను జిల్లాలోని అల్వాల్, మేడ్చల్ మరియు శామీర్పేట్ ఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా మన జిల్లాలో 384.08 కిలోమీటర్ల నిడివి గల రహదారులు నిర్వహించబడుతున్నాయి. 26 కోట్ల 17 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన 15 పీరియాడికల్ రెన్యూవల్ పనులలో 14 పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన జిల్లాలో 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుండి 33 శాతానికి పెంచడానికి లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగింది. డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



**ఇల్లందు, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి వెంకటలక్ష్మి కుమార్తె సాయి సుధారాణి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు కోరం సురేందర్ చీమల నాగరత్నమ్మ మండల రాము జాఫర్ చిట్టిబాబు ధనంజయ్ ఆరెం కిరణ్ కిన్నెర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించాలి



**సోమాజిగూడ, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మహనీయుల కలలుగన్న ఆశయాలను నేరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ నిజాయితీతో కూడిన జీవితాన్ని అవలంభించాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడలోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఫౌండర్ రాజేంద్ర పల్నాటి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఈ వేడుకలలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం డాక్టర్ రవిశంకర్, అశోక్ కుమార్, డాక్టర్ స్రవంతి, జయరాం, డా.స్నిగ్ధ, గీత, కొన్నె దేవేందర్, వరికుప్పల గంగాధర్, కోమటి రమేష్ బాబు, రాజేశ్, రమేశ్, ప్రశాంత్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో జెండా వందనం



**అంబర్ పేట్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అంబర్ పేట మండల రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన తహసిల్దార్ బి.వీరభాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ డి.బలరాం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాసరి బాబు అధ్యక్షతన మీర్పేట్ క్రాస్ రోడ్స్ మహనీయుల చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ ప్రభాకర్, బీ దయాకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు దాసరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.**

*-బాలాపూర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా రమేష్

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 15 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.జగన్మోహన్ ముదిరాజ్ సమక్షంలో మేడ్చల్ జిల్ల తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా దొంతుల రమేష్ ముదిరాజ్ ను నియమించారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని గురువారం తెలంగాణ ముదిరాజు సంగం రాష్ట్ర అధ్యక్షుడు కే.జగన్ మోహనరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొంతుల రమేష్ మాట్లాడుతూ ముదిరాజుల ఎదుగుదల కోసం నిస్వార్ధంగా పనిచేస్తానని అధ్యక్షుడిగా నియమించి నందుకు జగన్మోహనరావు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పోతరం యదగిరి ముదిరాజ్, దుర్గయ్య, వాసుదేవరావు, జీతయ్య, ఎన్. యాదయ్య, కుర్మా యాదయ్య, నర్రా శ్రీరాములు, పండుగ వెంకటేష్



ముదిరాజ్ ఉప్పరి రాములు ఉప్పరీ మల్లేష్, కృష్ణ బాలకృష్ణ, బాగయ్య, అంజయ్య, పాండు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి



**బార్కస్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** కులీ కుతుబ్ షా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కాస్ బాయ్స్ వన్ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని విద్యార్థులతో కలసి ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నించి విముక్తి కలిగిన రోజన్నారు. మాతృభూమి విముక్తి కోసం ధన, మాన, ప్రాణాలను త్యాగం చేసిన ఎందరో మహానుభావులు. అలాంటి భరతమాత ముద్దుబిడ్డలందరికీ వందనాలు తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదుల సంకెళ్లు తెంచుకొని భరతమాత దాస్య శృంకలాల విముక్తి విమోచనము కలిగిన శుభదినం అన్నారు. మన స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అసువులు బాసిన సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలాన్ని స్మరిస్తూ స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. జాతీయ జెండాని విద్యార్థులతో కలిసి ఆవిష్కరించడం మనసుకు ఎంతో అద్భుతమైన భావన కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, నాన్ టీచింగ్ సిబ్బందికి, విద్యార్థులకు, తల్లితండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. చిత్రలేఖన, పాటల పోటీలలో, క్రీడలలో వ్యాసరచన పోటీలలో ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## త్యాగధనుల చరిత్రతో స్ఫూర్తి పొందాలి



### శ్రీహర్ష టెక్నో స్కూల్లో జెండా ఆవిష్కరణ చేసిన చైర్మన్ నిరంజన్

**పహాడీ షరీఫ్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** భారతదేశ విముక్తి కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ నిరంజన్, భవ్య స్కూల్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీరామ కాలనీ టెక్నో స్కూల్లో భవిష్య స్కూల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. భారతదేశ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులు పుడతారు చనిపోతారు. కానీ కొందరు మాత్రమే చరిత్రలో నిలిచి పోతారన్నారు. తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతి ఉన్నంత వరకు చిరస్థాయిగా నిలిచి పోతారు. కోటాను కోట్ల జనంలో బహు కొద్ది మంది మాత్రమే ఇలాంటివారు ఉంటారన్నారు. ప్రపంచంలో ప్రతి జాతిలోనూ ఈ తరహా మహానుభావులు పుట్టి తమ సేవలతో పునీతులయ్యారు. వీరుల త్యాగాలు వెలకట్టలేనివి అన్నారు. గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాణి లక్ష్మీబాయి, సుఖ్‌దేవ్, రాజగురు వంటి వీరులు లాంటి మహనీయులు మనకు స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అర్పించారు. స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రిన్సిపల్ శిల్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జెండాను ఆవిష్కరించిన అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగాయత్ కమాన్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు ఐక్యంగా నిలిచి సమస్యల సాధనకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి సల్ల రాజి రెడ్డి గోనె అర్జున్ రెడ్డి మేకల హనుమంత్ రెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, మేకల రామి రెడ్డి, మేకల వెంకట్రామిరెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి దాస్ గౌడ్ సందీప్ సింగ్, అమర్ సింగ్ పిసాటి అంజి రెడ్డి, పిల్లి నాగరాజు, ఒక్కంటి శ్రీనివాసరావు, బూత్కూరు సాయి, బూత్కూరు వెంకటేష్ శేఖర్ రెడ్డి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి చింతల నరసింహారెడ్డి, రాజేష్ నరేంద్ర చౌదరి గణేష్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలత, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

*-రాజేంద్రనగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

### ఏసిపి రంగస్వామి



**షాద్ నగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని షాద్ నగర్ ఎసిపి రంగస్వామి కోరారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేయడంతో పాటు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రాణాలకు తెగించి పోరాటాలు చేసి దేశ స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, రూరల్ సిఐ సత్యనారాయణ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎంసిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



**మేడిపల్లి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం 17వ డివిజన్ లోని పలు కాలనీలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, పలు కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేటలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ వద్ద నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన జిహెచ్ఎంసి సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఆగస్ట్ 15 (నిఘా న్యూస్):*

## కొత్తపల్లిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నిజాంపేట్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండలం గ్రామం కొత్తపల్లిలో ప్రాథమిక పాఠశాల లో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రధానోపాధ్యాయులు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన యోధుల చరిత్రను అధ్యయనం చేసి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పొమ్య నాయక్ అంగన్వాడి టీచర్ లక్ష్మి డీలర్ సాయిలు, దేవయ్య కే.సాయిలు కుర్మ మల్లేష్ సంపతీ సాయిలు లక్ష్మయ్య ఎల్లుట్ల మల్లేష్ విజయ కుమార్ ప్రవీణ్ కురుమ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నాచారం, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** భారత దేశ 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నాచారం మల్లాపూర్ డివిజన్ లోస్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని అరుంధతి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. నాచారం డివిజన్లో పలుచోట్ల కార్పొరేటర్ శాంతి ఇందిరా నగర్, రాఘవేంద్ర నగర్ ,అన్నపూర్ణ కాలనీలలో నాచారం విలేజ్, న్యూ అంబేద్కర్ నగర్, ఎర్రగుంట, ఎరుకల బస్తి,లో జాతీయ జెండాను ఎగరవేస్తూ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దాస్య శృంఖలాలను ఛేదించి ఎందరో త్యాగధనుల పుణ్యఫలం మనం అనుభవించే స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు.

## అనపర్తి లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**అనపర్తి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనపర్తి, బిక్కవోలు మండలం పందలపాక గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనగా మిగతా మండలాల్లో వివిధ పార్టీల నాయకులు పలుచోట్ల జాతీయ పతాకం ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా నాలుగు మండలాల్లో గల పాఠశాలల్లో పాఠశాల విద్యార్థులతో రకరకాల వేషధారణలో ముచ్చట కొలిపే విధంగా అలంకరించుకుని ఆకర్షణగా నిలిచారు. మండలాల్లోని పలు శాఖల అధికారులు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర సమర యోధులకు ఘన నివాళు లర్పించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ వీఆర్వో గా శ్రీనివాస్



**బిక్కవోలు, 15 ఆగస్టు (నిఘా న్యూస్):** గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో వీఆర్వోగా పనిచేస్తున్న ఎం శ్రీనివాస్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా ఉత్తమ విఆర్ఓ గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ విర్వోగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని ప్రశంసా పత్రం అందించిన పెద్దలకు ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. బలబద్రపురం గ్రామంలోని ప్రజలు శ్రీనివాస్ పై ప్రశంసల జల్లు కురిపించారు.

# మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు



**పామర్రు, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి కాంప్లెక్స్ నందు స్వతంత్ర దినోత్సవం వేడుకలు మానవతా అధ్యక్షులు తాళ్లూరి మోహన్ కుమార్ చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథి.రాష్ట్రపతి అవార్డు గ్రహీత నాట్యాచార్యులు మానవతా డైరెక్టర్ వేదాంతం రాదే శ్యామ్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలం రెపరెపలాడే మువ్వ మువ్వన్నెల నీడన స్మరిద్దాం భారత మాత ముద్దుబిడ్డల త్యాగ నిరతిని మరిచిపోగలమా క్విట్ ఉద్యమాన్ని ఉప్పు సత్యాగ్రహాన్ని జలియన్ వాలా బాగ్ ఉదంతాన్ని అహింస వాదంతో ఆంగ్లేయులను వ ణికించి భారతావనిని, ఏకతాటిపై నిలిపిన గాంధీజీని ఆజాద్ హిందు ఫౌజ్ దళాన్ని నిర్మించి శత్రువులకు సింహ స్వప్నమైన నేతాజీ నీ ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, శిస్తు రద్దు కోసం బ్రిటిష్ వారితో పోరాడిన వీర పాండ్య కట్ట బ్రాహ్మణినీ,ఆంగ్లేయుల గుండెపై బాణాలతో గర్జించిన మన్యం వీరుడు అల్లూరిని కొని ఆడారు. మరొక డైరెక్టర్ పాగోలు రమేష్ బాబు మాట్లాడుతూ స్వరాజ్యం కోసం పోరాడిన వీర నారిమణి ఝాన్సీ లక్ష్మీబాయ్ చెన్నమ్మ అనిబిసెంట్ సూచేత కృపాలాని సరోజినీ నాయుడు త్యాగ వనితలని ఆయన కొనియాడారు. మండలంలో ఉన్న పేదవాళ్లకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఒక వరమని, ఇంకా మానవతా అన్ని కార్యక్రమాలను వేగవంతం చేయాలని మా సహకారం ఎప్పుడూ మానవత ఉంటుందని వారు తెలిపారు. అధ్యక్షుడు మాట్లాడుతూ నోట్ బుక్స్ అన్ని పాఠశాలల్లో పంపిణీ చేయడం జరుగుతుందని, ఆ కార్యక్రమంలో మానవత సభ్యులు డైరెక్టర్స్ అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల మంత్రయ్య, ఈడే శివ నాగేశ్వరావు. శ్రీలక్ష్మి కంచర్లహరి చెరుకు శ్రీనివాస్ రావు మానవతామూర్తులు పాల్గొన్నారు.

# యువత సంఘటితంగా దేశభక్తిని చాటాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**చిలుకానగర్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు పాల్గొన్ని జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో సమరయోధుల పోరాట ఫలం స్వేచ్ఛా భారతం ఎందరో అమరవీరుల త్యాగఫలం స్వేచ్ఛా భారతం త్యాగధనుల త్యాగాలను స్మరించుకుంటూ మనం అందరం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని యువత దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అఖండ భారత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీని జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , గోనె శైలజ, అఖండ భారత యూత్ అధ్యక్షులు శశేధర్ రెడి, గోనె అంజయ్య, పలుగుల యాదగిరి, వీరారెడ్డి, పుప్పాల వేంకటేష్, తెలంగాణ సంపత్, దప్పు దత్తసాయి, పారుపాటి రాంరెడ్డి, కావలి నర్సింహ్మ, గంజి శ్రీకాంత్, బొమ్మ రమేష్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, భద్ర అశ్విన్ రామకృష్ణ గౌడ్ ప్రభావతి, మమత అనిల్, వినయ్ రెడ్డి, రాజు చిల్కానగర్ పెద్దలు, బిజెపి నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లోనే రేపటి దేశ భవిష్యత్తు



### డోర్నకల్ హై స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**డోర్నకల్, ఆగష్టు 15 (నిఘా న్యూస్):** విద్యార్థులు తమ చదువును కొనసాగిస్తూనే దేశ సమగ్రత,సమైక్యతకు పాటుపడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు సూచించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎందరో త్యాగధనుల అత్మ బలిదానాల పోరాటాలతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులని దేశ ఔనత్యం విద్యార్థుల చదువుతోనే ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శంకర్, మంజులత, రాం నాయక్, అమీనా,బిచ్చా, గ్రేస్, వసంత రాణి, శేషుకుమారి, రవి కుమార్,కృపా కాంత, శంకరయ్య, సాయబ్ అలీ కమల అనిత, సమిత సీతా రాములు,మాలతి,సలోమీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాంపల్లి సుహాసిని, బీజేపీ నాయకులు లఖ్కన్ వ్యాస్,గఫూర్, సీఐటీయు కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం

### లక్షా 50 వేల చెక్కు అందజేసిన హన్సిక



**ముస్తాబాద్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెన్నమనేని శ్రీనివాస్ రావు తనయ వెన్నమనేని హన్సిక ఒక లక్ష 50 వేలు రూపాయల వితరణ చేశారు. ఈ డబ్బును రెండు సంవత్సరాల పాటు పాఠశాలలో కంప్యూటర్ పర్యవేక్షకునికి జీతం కోసం ఇవ్వడం జరుగుతుందని. హన్సిక,మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు చేతుల మీదుగా లక్ష యాభై వేల రూపాయలను చెక్కును ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావుకు అందించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో నర్సింగారావ్ హిందీ పండిట్ గా విద్యాబోధన అందించడం జరిగిందని, వారి కుమారుడు శ్రీనివాస్ రావు ఈ పాఠశాలలోనే చదవడం వలన పాఠశాలకు తమ వంతు సహాయంగా మెరుగైన విద్య కోసం లక్ష 50 వేల రూపాయల చెక్కును తమ కూతురు హన్సిక ద్వారా పంపించడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి, శివకేశవ ఆలయానికి విరాళాలు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మొన్నటి పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్నారు. కంప్యూటర్ శిక్షణ నిపుణులకు రెండు సంవత్సరాల వరకు జీతం ఇవ్వడానికి ఆర్థిక సాయం అందించిన శ్రీనివాసరావు కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. తదుపరి పాఠశాల యజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ద్యావత్ పందరి మాజీ ఎంపిటిసి బాలకిషన్, మాజీ వార్డు సభ్యులు జంగ రాజు, మహిపాల్, నాయకులు కోల కృష్ణ, తోట ధర్మేందర్ తదితరులు పాల్గొని హన్సిక ను అభినందించారు.

# సెయింట్ పాల్స్ లో రెప రెపలాడిన ముువ్వన్నెల జెండా



**కోరుకొండ, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్థానిక సెంటినరీ సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ వెస్ట్ గాను గూడెం పారిష్ దేవాలయ ప్రాంగణంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని స్థానిక సంఘ కాపరి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగముగా సంఘ కాపరి ప్రారంభ ప్రార్థన తో ప్రారంభించబడి తదుపరి ఉపాధ్యాయులు,సభ్యులు సరళ కుమారి, ఉషా రాణి, విజయలక్ష్మి, లిల్లీ గ్రేస్ క్రిస్టియనమ్మ, రాజశ్రీ, వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం సినడ్ ఎక్స్యూటివ్ కమిటీ సభ్యులు రెవ. కృపా విల్సన్ పతాక ఆవిష్కరణ చేశారు. అలాగే గోకవరం బి ఈ డి కాలేజ్ ప్రిన్సిపాల్ టి థామస్, సంఘ డెలిగేట్ జి ప్రవీణ్, ట్రెజరర్ ఈ ఎజ్రా, పి సి సి, వి వరదానం, బి డేవిడ్, పి రాజ్ వినీత్ శుభాకాంక్షలు తెలియజేయసారు. తదుపరి వచ్చిన వారు అందరు ఆంధ్రా ఎవాంజలికల్ లూథరన్ సంఘ మోడరేటర్ ఫ్రెడ్రిక్ పరదేశి బాబు, ఏ ఈ ఎల్ సి ఎక్స్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రవి తేజ, ఏ ఈ ఎల్ సి యూత్ డైరెక్టర్ సత్య సుశాంత్ పిలుపు మేరకు ఓయికోస్ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా వచ్చిన సంఘ సభ్యులు అందరూ చార్లెస్ సుధీర్ లింకన్ దైవాకర్షన్, సోనా సోని, ఆశ, రమ్య, అభి, రాజేష్ తదితురులు మొక్కలు నాటటం జరిగింది.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల రెవెన్యూ అధికారి సురేష్ ప్రత్యేక అధికారిగా హోదాలో తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించినందుకు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చే ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం సిబ్బంది మండల ప్రజలు,నాయకులు తదితరులు అభినందించారు.

*-ముస్తాబాద్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## బల్మూర్ కేజిబివిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అచ్చంపేట, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బాల్మూర్ మండల కేంద్రం లో కేజీబీవీ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎస్ ఓ లలిత మాట్లాడుతూ బ్రిటిష్ వారు వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి సుమారుగా రెండు వందల సంవత్సరాలు భారత దేశాన్ని తమ గుప్పెట్లో ఉంచుకుని, భారతీయులను ముప్పుతిప్పలు పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అశ్విని, స్వరూప, కవిత, సంధ్య, దివ్య, వెంకటమ్మ, విజయలక్ష్మి, జ్యోతి, హిందూ, వెంకటమ్మ, సుజాత, ఈశ్వరమ్మ, మంజుల, యమునా, రాణి, పి ఇ టీ విజయ ఇతర సిబ్బందులు పాల్గొన్నారు

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న తూప్రాన్ ఎస్ఐ



**తూప్రాన్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్ శివానందం తన విధులను సక్రమంగా నిర్వర్తించి తూప్రాన్ మండల పరిధిలో లా అండ్ ఆర్డర్ ను గాడిలో పెడుతూ మండల ప్రజలు, ఉన్నత అధికారుల మన్ననలను పొందుతూ ఉండడంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సందర్భంగా వృత్తిరీత్యా ప్రశంసా పత్రాన్ని రాజ్యసభ సభ్యులు కే కేశవరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ వేడుకల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, పలువురు ఉన్నత అధికారులు ఉన్నారు.

## విశాఖలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** విశాఖ నియోజకవర్గంలో పలు వార్డుల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అంకితభావంతో లక్ష్యాలను కొనసాగించాలి

### ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య



**హైదరాబాద్, ఆగస్ట్ 15 (నిఘా న్యూస్):** విద్యార్థులు తమ లక్ష్యాలను అంకితభావం, చిత్తశుద్ధితో కొనసాగించాలని అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య అన్నారు. గురువారం హిమాయత్నగర్ అక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్లో 78 స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్య ప్రాముఖ్యత వివరిస్తూ విద్యార్థులతో డ్రగ్స్‌కు నో చెప్పే అంశాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏసీపీ కే.శంకర్ నారాయణగూడ సీఐ చంద్ర శేఖర్ కరస్పాండెంట్ కె.ప్రభాకర్ పాఠశాల డీన్, రామాంజుల, ఎస్ఎస్ సీ ప్రిన్సిపాల్ ఫహ్మిదా, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ, ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్ పాల్గొన్నారు.

# వీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛకు మూలం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- నగర శుభ్రత మనందరి బాధ్యత - కమిషనర్ మౌర్య



**తిరుపతి, అగస్ట్ 15 (నిఘా న్యూస్):** ఎందరో వీరుల త్యాగఫలమే నేడు మనం స్వేచ్ఛాయుత జీవనం గడిపేందుకు కారణమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య, డెప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఆర్.సి.మునికృష్ణ, నారాయణ, ఆంజనేయులు, అనిల్, నరేంద్ర, రాధారెడ్డి, రేవతి, కల్పన, శైలజ, శ్రావణి,ఆదిలక్ష్మి, కో.ఆప్షన్ మెంబర్లు శ్రీదేవి, రాజ్యలక్ష్మి లు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛాయుత జీవనం గడుపుతున్నారని అన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని, వారి బాటలో మనం నడవాలని పిలుపునిచ్చారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ త్యాగమూర్తుల పోరాటంతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. టి.టి. డి, తుడా, నగరపాలక సంస్థ నిధులతో తిరుపతిని అభివృద్ధి చేద్దామని అన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ భారతదేశం ఎంతోమంది పుణ్యమూర్తులు, పోరాట యోధులు పుట్టిన గడ్డ అన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. మనపూర్వీకులు చూపిన బాటలో మనం నడవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంతో, నిజాయితీగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రపంచ పుణ్యక్షేత్రం అయిన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. వీధుల్లో ఉత్తమ ప్రతిమ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, మహేష్, రాజు, సంజయ్ కుమార్, నరేంద్ర, శ్రావణి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ రాధిక, ఆర్.ఓ.లు సేతుమాధవ్, కే.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ ఫౌండేషన్ సేవలు అద్భుతం

### ఎమ్మెల్యే సతీమణి కాంత కుమారి



**ధర్మపురి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్వచ్ఛంద సేవకుడు,కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ (కెనెడా) తన జన్మదినం సందర్భంగా భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తన సేవా సంస్థ కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవీఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్ సందనవేణి సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంతా కుమారి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ప్రముఖ కంటి వైద్య నిపుణులు వేముల రమేష్ పర్యవేక్షణలో గ్రామస్తులకు కంటి పరీక్షలు చేశారు.దృష్టి లోపం ఉన్న వారికి పరీక్షల అనంతరం అక్కడికక్కడే ఉచితంగా కంటి అద్దాలను ఎమ్మెల్యే సతీమణి కాంతా కుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. శిబిరాన్ని ఉద్దేశించి కాంతా కుమారి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ దామోదర్ యాదవ్ తన సేవా సంస్థ కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఫౌండేషన్ సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. అనంతరం విప్ అడ్లూరి సతీమణి కాంతా కుమారిని, వైవీఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్ వేణిని కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్,కొలుముల ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కొలుముల పెద్ద గంగన్న,మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, ఫౌండేషన్ ఇన్చార్జి సభ్యులు వేల్పుల నాగరాజు యాదవ్,ఎలుక రాజు, జంగ మహేందర్ యాదవ్, రంజిత్, జెల్ల సంపత్, పులకొల్ల లింగమూర్తి, గ్రామ నాయకులు మెతుకు రవి, మామిడి అంజన్న, సామల నాగభూషణం, సాగల స్వామి, నెరువట్ల రమేష్, రేషేవేణి రాజేశం, తొడేటి సురేష్, మామిడి శ్రీనివాస్,సాయిని కొమురయ్య, పులకొల్ల మల్లేశం, గిన్నె కుమార్, గౌడ్ తిరుపతి, గుగులోత్ సంజీవ్, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తమ వేషాదరణతో అందరిని ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ,మదర్ థెరిసా,భరతమాత,అంబేద్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. పెబ్బేరు తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దార్ లక్ష్మీ,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవీందర్,మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ చంద్రమౌళి,ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీలో ప్రత్యేకాదిరులు జెండాను ఎగుర వేశారు.

# మధిరలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**మధిర, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మండల వ్యాప్తంగా ప్రజలు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారంఘనంగాజరుపుకున్నారు. మండల కేంద్రంలో తహశిల్దార్‌కార్యాలయంలోతహశిల్దార్‌రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. మధిర కోర్టులో జాతీయ జెండాను జడ్జి కార్తీక్ రెడ్డి ఆవిష్కరించారు. మధిర ఏరియా ఆస్పత్రిలో జాతీయ జెండా ఆవిష్కరించిన డాక్టర్ అనిల్ కుమార్.పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ మధు జాతీయ జండా ఆవిష్కరించారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్ఐ సంధ్య,మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్ఐ లక్ష్మీ భార్గవి. మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్కూల్స్,కాలేజీలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, సొసైటీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. వివిధ పార్టీల కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.బిజెపి కార్యాలయంలో బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంత రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# రంగసాయిపేటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వరంగల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్లో మహంకాళి గుడి గ్రంథాలయం ముందు ఏర్పాటు చేసిన కాకతీయ సేవా సమితి జాతీయ జెండా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నర్సింహా రాములు కార్యవర్గ సభ్యులు కేదాశి రాజేష్ వనం రామకృష్ణ బూర సంతోష్ కోక సత్యనారాయణ గంద్రతి కుమార్ ఎల్లయ్య పాకాల మనోహర్ ఎలుగు రమాదేవి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాలకుర్తిలో పంద్రాగస్టు వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆగస్టు 15 న పలు ప్రభుత్వ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి.

# వివిధ పార్టీల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**పాలకుర్తి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని వివిధ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.

# కోరుట్లలో జాతీయ పతాకావిష్కరణ


**కోరుట్ల, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** కోరుట్ల పట్టణంలోని ఇరవై నాలుగు వ వార్డులో సుతారి రాకేష్ పట్టణ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వార్డు ఇంచార్జ్ ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగ్యరపు మురళి పథకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ తన్నీరు శ్రీనివాస్ రావు,కోరుట్ల ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఇంచార్జ్ అధ్యక్షుడు పాతర్ల సత్యనారాయణ,కోరుట్ల బార్ అసోసియేట్ మాజీ అధ్యక్షులు అడ్వకేట్ బద్దీ నర్సయ్య,కోరుట్ల బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ బైరి విజయ్ కుమార్, కోరుట్ల బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ అడ్వకేట్ సుతారి నవీన్,సుతారి రాజేందర్, కిషోర్, గంగాధర్, గంగారెడ్డి, లక్ష్మణ్, రంజిత్, పవన్, సుతారి సత్యనారాయణ, శ్యామ్ అడ్వకేట్ మగ్గిపెల్లి గంగాధర్, అడ్వకేట్ శివకుమార్, సంఘ కార్యకర్త రొండి రవి కుమార్ మణిరత్నం, బాస లక్ష్మి రాజం వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో స్వాత్రంత దినోత్సవ వేడుకలు



**కోరుట్ల, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** ఎందరో మహానుభావులు ఆంగ్లేయులతో ప్రాణాలకు సైతం తెగించి యుద్ధాలు చేసి లక్షల మంది భారతీయులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న మన దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువాడి నర్సింగరావు లు పేర్కొన్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పట్టణంలో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో వారు పాల్గొని దేశ స్వాతంత్ర్య సమయంలో జరిగిన పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి అల్లే రాము,మన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కటకం గణేష్,కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు కొండ్లెపు అర్జున్,బద్రి సృజన్,గిన్నెల శ్రీకాంత్,వన తడుపుల నాగరాజు,గుడిసె కోటేష్,కత్తిరాజ్ శంకర్,తీగల శోభన్ రావు, కోడూరి ప్రేమ్ కుమార్,మంచి కట్ల విజయ్,దయా మదన్,చింతోజి రాధాకృష్ణ, తుమ్మల శేఖర్,కట్టే కోల సురేష్,వెంకట్ రెడ్డి భార్గవ్, తదితరులు ఉన్నారు.

### మున్సిపల్ పార్క్ లో వాకర్స్ జెండా వందనం



**తిరుపతి, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మన భారతదేశానికి ఎందరో మహావీరుల ప్రాణ త్యాగ బలంతో మన ప్రదర్శనత్వం వచ్చింది దేశ విదేశాలలో మన భారతీయులకు స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, పతాంజలి యోగ బృందం ప్రభాకర్ గురువు గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి కోలా లక్ష్మీపతి రామారావు, యోగా బృందం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బుషీరాబాద్ లో త్రివర్ణ పతాకం రెపరెపలు



**బషీరాబాద్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మాధ్యమం ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి స్వతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, ఉపాధ్యాయులు మహేశ్వరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సలీమా ఉత్సాహంగా విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న భారతమాత వేషధారణ

### శ్రీ చైతన్య హై స్కూల్ లో స్వాతంత్ర వేడుకలు



**పటాన్ చెరు, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** పటాన్ చెరు పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు మహానుభావులు, సమరయోధుల వేషధారణలు వేసి అందరిని ఆకట్టుకున్నారు. భారతమాత, మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, రాణి రుద్రమదేవి, దేశభక్తుల వేషధారణలతో చిన్నారులు భళా అనిపించారు. శ్రీ చైతన్య పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న చిన్నారి ఎం.శృతి భారతమాత వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. 78 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాడు ఎందరో త్యాగధనుల పలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని కావున వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తమ వంతు బాధ్యతగా దేశ సేవ కోసం పాటుపడాలని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరు బాగా పని చేస్తున్నారని, అదే ఉత్సాహంతో మరింత బాగా పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తేవాలన్నారు.

# మీర్జా మహబూబ్ బేగ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



**వరంగల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ గ్రౌండ్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మీర్జా మహబూబ్ బేగ్ కు ఈరోజు ఉత్తమ ఉద్యోగి అవార్డు తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రంగసాయిపేట మిత్రులు మీర్జా మెహబూబ్ బేగ్ కు రంగసాయిపేట కార్పొరేటర్ గుండు చందన కాకతీయ సేవా సమితి , ఆర్ వై ఎఫ్ వీరభద్ర పరపతి సంఘం జనతా పరపతి సంఘం, మిత్ర పరపతి సంఘం వీరాంజనేయ పరపతి సంఘం పూర్వ మిత్ర పరపతి సంఘం అధ్యక్ష కార్యదర్శులు స్థానిక వైద్య నిపుణులు కె.చంద్రశేఖర్ ఆర్య డాక్టర్ హర్షవర్ధన్ స్థానికులు అభినందనలు తెలిపారు.



## జైళ్ళ శాఖలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చంచల్‌గూడ, ఆగస్ట్ 15(నిఘా న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం తెలంగాణ జైళ్ళ శాఖ చంచల్ గూడ సికా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీ సౌమ్య మిశ్రా పరేడ్‌లో గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓకు ఉత్తమ సేవా పురస్కారం



**లోకేశ్వరం, ఆగస్టు15 (నిఘా న్యూస్)::** మండలానికి చెందిన పలువురు అధికారులకు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ పురస్కారాలు లభించాయి. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య లోకేశ్వరం మండల ఎంపీడీఓ సోలమన్ రాజ్, ఎస్ఐ సక్రియా నాయక్ ఉత్తమ సేవ అవార్డులను అందజేశారు.

## గిరిజనుల విన్నూతన నిరసన



**మాడుగుల, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** మాడుగుల మండలంలో తాటిపర్తి పంచాయతీ, అజయపురం గ్రామంలో గిరిజనులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం అర్ధ నగ్నంగా ఆకులు చుట్టుకుని నెత్తిన ఆకులు టోపీలు పెట్టుకుని 78 ఏళ్ళు స్వాతంత్ర ఫలాలు అందలేదని గ్రామానికి రోడ్డు త్రాగునీరు విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు లేవని వినూత్న రీతిలో తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ నరసింహమూర్తి కే. భవాని మాట్లాడారు.

## పౌర సేవకు పోలీసులు పునరంకితం కావాలి

### రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు

**మల్కాజిగిరి, ఆగస్టు15 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్, నేరేడ్‌మెట్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ సుధీర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాట విశిష్టతను వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కృషిని అందరికీ గుర్తు చేశారు. సిబ్బందిని ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాచకొండ పోలీసులు చేస్తున్న కృషిని సీపీ అభినందించారు. ప్రజలకు సేవ చేసేందుకు సిబ్బంది పునరంకితం కావాలని సూచించారు.తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఈ వేడుకల్లో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడ్మిన్ క్రైం అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టులపై చర్చకు...

# సవాల్ విసిరిన కాంగ్రెస్

- మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు సిద్ధమా?
- వైరా సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**వైరా ఆగస్టు 15(నిఘా న్యూస్)** సాగునీటి ప్రాజెక్టులపై చర్చించడానికి ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, (రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క) నేను సిద్ధంగా ఉన్నామని టైం, ప్లేస్ ఎక్కడో చెప్తే అక్కడికి వస్తామని, చర్చకు రావడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావులు సిద్ధమేనా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రీ డిజైన్ పేరిట బిఆర్ఎస్ పాలకులు దోపిడీకి పాల్పడ్డారని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు ఇచ్చేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరా, రాజీవ్ సాగర్ లకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 2016 నాటికి దాదాపుగా పనులు పూర్తి కావచ్చాయని కేవలం రూ. 1548కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే ఈ ప్రాజెక్టులకు రీ డిజైన్ పేరిట రూ.23వేల కోట్లకు పెంచి,ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా 10 సంవత్సరాల్లో నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. రూ.38 వేల కోట్ల రూపాయలతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి రూ.10వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖర్చు అయిందన్నారు. కేవలం రూ.28వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు 1.25 లక్షల కోట్ల రూపాయలకు రీ డిజైన్ పేరిట అంచనాలు పెంచి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోపిడీ చేసిందన్నారు. కేవలం రూ. 30 వేల కోట్లు రూపాయలు ఖర్చు పెడితే రాష్ట్రంలో 21 లక్షల 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేదన్నారు. కేవలం కమిషన్ల కోసం రీ డిజైన్ ల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తమ మానస పుత్రిక అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రాజెక్టు పూర్తి కానప్పటికీ డబ్బులు దండుకోవడానికి పంపులను కొనుగోలు చేసి తీసుకొచ్చారని, నిరుపయోగంగా ఉండటంతో తుప్పు పట్టిపోకుండా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం కేవలం 75 కోట్లతో రాజీవ్ లింకు కెనాల్ నిర్మాణం చేసి వైరా ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి అక్కడ నుంచి ఎన్ఎస్‌పిఎల్ కాలువల ద్వారా 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు పంప్ హౌస్ లను ప్రారంభించిన ఈరోజు రాష్ట్ర చరిత్రలో లిఖించబడుతుందన్నారు. ఒకవైపు వ్యవసాయాన్ని మరోవైపు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. విదేశాలకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ రాష్ట్రానికి రూ.36 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ జెండా ఎగరేసిన

# జడ్జి వెంకట్ సచిన్

**ధర్మపురి, ఆగస్టు15(నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని స్వాతంత్ర స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నంది మేడారం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి, న్యాయవాదులు, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో అంబటి రజిత, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శీలం లక్ష్మణ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.నంది మేడారం,పత్తిపాక సింగల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు,ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారా అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం,వైస్ ప్రెసిడెంట్ బోట్ల లక్ష్మి నర్సయ్య,సీనియర్ ఈసీ మెంబెర్స్ గడ్డం లింగ రెడ్డి, ఈదుల ప్రదీప్ రెడ్డి, ట్రెసరర్ ఎంపల్లి ప్రకాష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమరపు సంపత్ కుమార్ పాల్గొన్నారు.



# ఆంజనేయ నగర్ అభివృద్ధికి సహకారం





### కార్పొరేటర్ కాటేపల్లి లతా రెడ్డి

### హాజరైన బిజెపి కమ్యూనిస్టు నేతలు

**బోడుప్పల్, ఆగస్టు 15 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ ఆంజనేయ నగర్ కాలనీలోగణేష్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన జెండా పండుగలో స్థానిక కార్పొరేటర్ కాటేపల్లి లత రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు కాలనీ సీనియర్ నాయకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రమణారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఆంజనేయనగర్ సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, పరిష్కరించే ప్రయత్నం శాయశక్తులా చేస్తామని తెలిపారు. ఆంజనేయ నగర్ అభివృద్ధి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, పిసి రెడ్డి మాట్లాడుతూ ప్రగతి నిరోధకుల భరతం పడుతూ కాలనీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామచంద్ర రెడ్డి , సత్యం రెడ్డి బిజెపి ముత్యంరెడ్డి సిపిఐ నాయకులు సీనియర్ రచ్చ కిషన్ ఏఐటీయుసి దండురమేష్, కాలనీ సభ్యులు కడారి బాలేశం, పి.శివ కుమార్, జగరతన్ సింగ్, డా.విజయ సింహ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో పివి విగ్రహ వివాదం

**మధిర, ఆగస్టు 15(నిఘా న్యూస్):** పట్టణంలో మెయిన్ రోడ్లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహానికి ఉన్న ముసుగుని గురువారం బిజెపి నాయకులు ముసుగు తొలగించి రాజకీయ వివాదానికి తెర లేపారు.పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 18 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పోలూరు పురుషోత్తం,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మేకల లక్ష్మి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహాన్ని సొంత డబ్బులతో ఏర్పాటు చేశారు. దానిని ప్రముఖులతో ప్రారంభించాలని అనేక సంవత్సరాలుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దాతలు సమయం కోసం ఎదురుచూస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో విగ్రహ దాతల్లో ఒకరైన పోలూరు పురుషోత్తం మరణించారు.దీంతో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మేకల లక్ష్మి త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చేత పీ.వీ నరసింహారావు విగ్రహాన్ని ప్రారంభించాలని ఆలోచనలో ఉన్నారు. అయితే విగ్రహానికి ఎటువంటి సంబంధం లేని బీజేపీ నాయకులు అతి ఉత్సాహంతో పీ.వీ నరసింహారావు విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించి పాలాభిషేకం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మేకల లక్ష్మి, కటుకూరి శ్యామారావు, విగ్రహం వద్దకు వచ్చి పి.వి విగ్రహానికి మళ్లీ ముసుగు వేశారు. ఈ సందర్భంగా వారు తమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీ.వీ నరసింహారావు విగ్రహాన్ని ప్రారంభించే హక్కు బిజెపి నాయకులకు ఎవరిచ్చారంటూ అంటూ వారి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది మధిర రాజకీయాల్లో అనైతిక చర్య అంటూ వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బిజెపి నాయకులు మళ్లీ విగ్రహం వద్దకు వచ్చి పీ.వీ నరసింహారావు విగ్రహానికి అవమానం అంటూ నిరసన వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిత్యం వహిస్తున్న మధిరలో జరిగిన ఈ ఘటనలో కాంగ్రెస్ నాయకులు ఏం చేయనున్నారో ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.





## ముక్కంటి సేవలో నమ్రత

**శ్రీకాళహస్తి, ఆగస్టు 15(నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయంలో గురువారం సూపర్ స్టార్ మహేశ్ సతీమణి నమ్రత కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రుషిత రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయగా స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. మృత్యుంజయ స్వామి వద్ద సినీనటుడు మహేష్ బాబు సతీమణికి స్వామి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిమూలం సుబ్బన్న యాదవ్ న్యూఢిల్లీలో కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు సమస్యలను గూర్చి విన్నవించారు.

*– కడప, ఆగస్టు 15 (నిఘా న్యూస్):*

## పెయింట్ కంపెనీలో అగ్ని ప్రమాదం

### ప్రమాదంలో గాయపడిన మహిళా కూలి

**అంబర్‌పేట, ఆగస్ట్ 15(నిఘా న్యూస్):** గోల్నాక వడ్డెర బస్తీలోని శ్రీకృష్ణ పెయింట్స్ కంపెనీలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కంపెనీలో దినసరి కూలిగా పని చేసే ఓ మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి.అంబర్ పేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కంపెనీలో వేడి చేసిన డాంబర్‌లో టర్పెంటైన్ ఆయిల్ మిక్స్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో కంపెనీలో పనిచేసే దినసరి కూలి అన్నపూర్ణానగర్‌కు చెందిన పి.లత (39)కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన మహిళను రెస్క్యూ చేసి చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాద ఘటనపై శ్రీకృష్ణ పెయింట్స్ కంపెనీ యాజమాన్యం మీద పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. సంఘటన స్థలాన్ని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ జె.నర్సయ్య, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవి కిరణ్, అడిషనల్ కమిషనర్ మారుతి దివాకర్‌లు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com